www.vishvambhara.com తెలుగు దినపత్రిక
ప్రజా విశ్వంభర
అక్షరం సాక్షిగా...

అర్థం లేని పోలికతో ఆత్మ వంచన

న్యూ ఢిల్లీ : సాధారణంగా పోలికలు సమఉజ్జీల మధ్య మాత్రమే ఉంటాయి. శారీరక ధారుఢ్యం అయినా, బలమైనా, సంపద అయినా, మరొ కటైనా కొంచెం అటుయిటుగా సమస్థం దుల మధ్య మాత్రమే చేస్తూ ఉంటారు. అది లోక రీతి.ఏనుగు-దోమలను పోల్చ లేం. పరిగెత్తే వేగంలో చిరుత- నత్తల ను పోల్చలేం. కానీ అమెరికా-ఇండి యాల ఆర్థిక వ్యవస్థలను పోల్చుతున్న విచిత్రమైన చిత్రం ఒకటి సోషల్ మీడియాలో ఇప్పుడు తెగ చెక్కర్లు కొడు తున్నది. అమెరికాకు ఇండియా చేసే ఎగుమ తులపై పెద్దన్న ట్రంప్ 25 శాతం పన్ను భారం మోపడంతో ఒక కొత్త, విచిత్రమైన, అహేతుక, అర్థంలేని, వింత పోలికతో కూడిన ఆ చిత్రం ప్రచారంలో పెట్టింది మన దేశ పాలక వర్గ భృత్య కోటి. అమెరికా ఆర్థిక వ్యవ స్థతో పోల్చితే ఇండియా ఆర్థిక వ్యవస్థ వేగంగా ముం దుకు సాగుతున్నదనేది ఆ చిత్రంలోని స్థూల సారాంశం. అలా ఆనంద పారవశ్యం లో ఓలలాడుతున్నది భృత్య కోటి. ఒక్కమారు ఈ రెండు ఆర్థిక వ్యవస్థలేమి టో చూద్దాం. 2025 తాజా లెక్కల ప్రకారం అమెరికన్ ఆర్థిక వ్యవ స్థ 30.51 ట్రిలియన్ డాలర్లు. ఇండియా ఆర్థిక శక్తి 4.19 ట్రిలియన్ డాలర్లు. రెండింటి మధ్య వ్యత్యాసం ఎంత? సుమారుగా 25 ట్రిలియన్ డాలర్లు. ఒక ట్రిలియన్ అంటే లక్ష కోట్లు. అవి కూడా రూపాయలు కావు డాలర్లు. అంటే ఇప్పుడు 25 లక్షల కోట్ల డాలర్ల వ్యత్యా సం రెండు ఆర్థిక వ్యవస్థల మధ్య ఉన్నదని అర్థం. ఈ రెండు సంఖ్యల మధ్య వెంట్రుక వాసి పోలిక ఏదైనా కనపడు తున్నదా ?ఇం డియా ఆర్థిక వ్యవస్థ వేగంగానే ముందుకు సాగుతున్న మాట నిజమే. ఇండియా మరో 25 లక్షల కోట్ల డాలర్ల సంపదను సృష్టించగ లిగితే అమెరికా స్థాయికి చేరుకుంటుంది. ఇండియా ఆర్థిక వ్యవస్థ వేగంగా ముం అలా ఆనంద పారవశ్యంలో ఓలలాడుతున్నది భృత్య కోటి. ఒక్కమారు ఈ రెండు ఆర్థిక వ్యవస్థలేమిటో చూద్దాం. ఆ స్థాయికి చేరుకో వడం సాధ్యమా ?దానికి ఎంత సమయం పడు తుందనేది ఊహకు కూడా అందని విష యం.వాస్తవిక స్థితి ఇది కాగా ఇండియా ఆర్థిక వేగం అమెరికా కంటే వేగంగా ఉందని చెప్పుకొనే స్థితిని ఏమని పిలవాలి? మానసిక శాస్త్రం ప్రకారం ఆ స్థితిని, అలా ఆనందించడాన్ని ఆత్మవంచన అని మాత్రమే పిలుస్తారు.అదే ఈ చిత్రం.

- గందె గోవర్ధన్

మత రాజకీయాలపై సామాజిక అస్త్రం రాహుల్ గాంధీ

న్యూ ఢిల్లీ : పాసిస్టు పాలన రాజకీయాలతో విద్వేషాన్ని రెచ్చగొడుతూ దేశంలో మతం పునాదులపై రాజకీయ సౌదాన్ని నిర్మించుకున్న భారతీయ జనతా పార్టీ కోటలకు బీటలు బారుతు న్నాయి.బీజేపీ విద్వేష రాజకీయాల ను ఎండగడుతూ గత 15 సంవత్సరాలుగా రాహుల్ గాంధీ సాగిస్తున్న పోరాటం విజయ తీరాలకు తేరనుంది.తాను నమ్మిన రాజకీయ సిద్ధాంతం తన ప్రత్యర్థి రాజకీయ శిబిరం లో సైతం ప్రకం పనలు సృష్టించే స్థాయిలో ప్రభావితం చేయడం మాములు విషయం కాదు. కుల గుణన ఆవశ్యకత ప్రాధాన్యత పై దశాబ్దానర కాలంగా యావత్ దేశంలో అనేక సభలు సమావేశాలు ఏర్పాటు చేసి దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున చర్చ పెట్టిన రాహుల్ గాంధీ కుల గణనపై పెద్ద ఉద్యమమే చేశారు. కులగణన అంశంపై తీవ్రంగా విమర్శలు గుప్పించిన భారతీయ జనతా పార్టీ తాము అధికారంలో ఉన్నన్నినాళ్ళు కులగణన చేసే ప్రసక్తి లేదని తేల్చి చెబుతూ రాహుల్ గాంధీ వాదనను అర్బన్ నక్సలైట్ బాషాగా సాక్షాత్తు భారత ప్రధాని నరేంద్ర మోడీ విమర్శ చేయడం విశేషం.నక్సలైట్ అంటే బీజే పీకి బిన్నాబి ప్రాయం ఉండొచ్చు. భారత అణగారిన పీడిత కులాలకు నక్స లైట్ల పట్ల సానుభూతి వైఖరి ఉంటుందన్న కనీస అవగాహన బీజేపీ లాంటి పార్టీ లేక పోవడం దురదృష్టకరం .ప్రధాని నరేంద్ర మోడీ రాహుల్ గాంధీని పదేపదే అర్బన్ నక్సలైట్‌గా పేర్కొ ంటూ ప్రసంగించ డంతోనే దేశంలోని పీడిత ప్రజలకు రాహుల్ గాంధీ గురించి ఆయన ఆలోచనల గురించి ఆలోచించడం మొదలు పెట్టారు. చివరకు యావత్ దేశానికి ఆర ధ్యంగా మారిన పరిస్థితి మొదలైంది. కులగణనను తీవ్రంగా వ్యతిరేకి ంచిన రాష్ట్రీయ స్వ యం సేవక్ సంఘ్, భారతీ య జనతా పార్టీలు చివరకు కుల గణన డిమాండ్‌కు పెద్ద ఎత్తున మద్దతు రావడంతో ఆర్ ఎస్ ఎస్ కుల గణన కు అనుకూలంగా తీర్మానం చేసింది. తీర్మా నం చేయడం తో బీజేపీ ప్రభుత్వం తన కులగణన వ్యతిరేక వైఖరి మార్చుకొని తమ ప్రభుత్వం కులగణన కు కట్టుబడి ఉందని ప్రకటించింది. దీనితో (మోడీ భాష లో)అర్బన్ నక్సలైట్ రాహుల్ గాంధీ దారి లో రాక తప్పని పరిస్థితి ఏర్పడ ింది. ఈ రాజకీయ పరిణామాల తో రాహుల్ గాంధీ పొలిటికల్ గ్రాఫ్ అమాంతం పెరిగి పోయింది.భారత కులగణన సిద్ధాంత కర్త గా రాహుల్ అవతరించారు. బీజేపీ చేస్తున్న మత విద్వేష రాజకీయాలు ఎండగడుతూ భారత ప్రజల సమైక్య స్ఫూర్తిని చాటుతూ భారత్ జోడో యాత్ర పేరుతో రాహుల్ గాంధీ చేసిన మరో సాహస యాత్ర ఆయన్ను తిరుగు లేని నేతగా నిలబెట్టింది. భారత జోడో యాత్ర పొడు గునా కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు సాగిన సాహస యాత్ర భారత రాజకీయాలకు కొత్త ఎజెండాను ఎత్తి పట్టింది.సామాజిక న్యా యం సాధన సాంస్కృతిక పోరాటంగా రూపు దిద్దుకొన్నా జోడో యాత్ర రాహుల్ గాంధీని గొప్ప భారత సామాజిక న్యాయ సాధ కుడిగా నిలిపింది.సామాజిక న్యాయం అనేది కేవలం రాజకీయ పరమైన డిమాండ్ మాత్ర మే కాదు .సంపాదన, ప్రకృతి వనరులను సకల మాన వాళికి సమాన స్థాయిలో పంపిణీ జరగడమే సమగ్ర సామాజిక న్యాయం అన్నది రాహుల్ అభిప్రాయం.సంపద సమాన స్థాయి పంపిణీ జరగాలంటే కులగణన జరగాలని, కుల గణన భారత జాతి కి ఎక్సరే లాంటిది అని రాహుల్ గాంధీ తరుచు అంటుంటారు. సంప్రదాయ రాజకీయాలతో మూస గా సాగుతున్న తున్న రాజకీయాలో సామాజిక రాజకీయ ఎజెండా కాయంపొలిటికల్‌గేమ్‌చెంజర్ రాహుల్ గాంధీ.

-దొమ్మాట వెంకటేష్
ఫ్రీలాన్స్ జర్నలిస్ట్.

కృత్రిమ మేధ ఉద్యోగాల కోత టెకీల బాధ

ఇటీవల ఐటీ సేవల దిగ్గజం టీసీఎస్ భారీ సంఖ్యలో ఉద్యోగుల తొలగింపులను ప్రకటిం చింది. దీంతో టెక్ రంగంలోని ఉద్యోగులలో భయం మొదలైంది. టీసీఎస్ ఈ తొలగింపు లకు కృత్రిమ మేధస్సు (ఏఐ) కారణం కాదని, 'స్కిల్స్ మిస్‌మ్యాచ్' మాత్రమేనని చెప్పినప్పటికీ, అన్ని రంగాలలో ఉద్యోగాలకు ఏఐ ముప్పు ఉందనే అనుమానాలు పెరిగాయి. పరిశ్రమ విశ్లేషకుల ప్రకారం, టీసీఎస్ లాంటి దిగ్గజ కంపెనీయే ఇలాంటి పరిస్థితిని ఎదుర్కొ న్నప్పుడు, ఇతర కంపెనీలు సైతం దాన్ని అనుస రించే అవకాశాలు లేకపోలేదని భావిస్తున్నారు. అంతేకాకుండా భవిష్యత్తులో ఏఐ, ఆటోమేషన్ కారణంగా ఐటీ రంగంలో మరిన్ని కోతలకు దారితీయవచ్చని సందేహిస్తున్నారు. ఈ క్రమంలోనే, భారత ఐటీ రంగానికి ప్రాతినిధ్యం వహిస్తున్న పరిశ్రమ సంస్థ నాస్కామ్ ప్రకారం, టీసీఎస్ తొలగింపులు 'వర్క్‌ఫోర్స్ రేషనలైజేషన్ (శ్రామిక శక్తి హేతుబద్ధీకరణ)' ధోరణికి సంకేతమని, కంపెనీలు ఏఐ-ఆధారిత మోడళ్ల వైపు మొగ్గు చూపుతున్నాయని అభిప్రాయప డింది.భవిష్యత్తులో ప్రభావితం చేసే అంశా లు.వర్క్‌ఫోర్స్ రేషనలైజేషన్: సంస్థలు ఐటీ పరిశ్రమ వృద్ధి, ఆవిష్కరణ, వేగం కోసం క్లయిం ట్ డిమాండ్లను తీర్చేందుకు అవసరమైన మోడ ళ్లకు మారుతున్నాయి. ఫలితంగా సమీప భవిష్య త్తులో కొన్ని మార్పులను స్వీకరించేందుకు వర్క్‌ఫోర్స్ రేషనలైజేషన్ తప్పదని నాస్కామ్ భావిస్తోంది. ఏఐ, ఆటోమేషన్ ప్రభావం: ఏఐ, ఆటోమేషన్ వ్యాపార కార్యకలాపాలకు కేంద్రం గా మారడంతో, ఐటీ పరిశ్రమ కీలక మలు పులో ఉంది. ఈ మార్పు సాంప్రదాయ సేవల డెలివరీ ఫ్రేమ్‌వర్క్‌లను పునర్నిర్మించే అవకాశం ఉంది. సాంప్రదాయ నైపుణ్యాలను తిరిగి సమీక్షి స్తున్నందున ఈ ధోరణి కనిపిస్తోంది. స్కిల్స్, స్కిల్స్ అప్‌గ్రేడ్: భవిష్యత్తులో టెక్నాలజీ మార్పు నేపథ్యంలో అందుకు సిద్ధంగా ఉండటం, స్థిరంగా స్కిల్స్ పెంచుకునే అలవాటు, క్రాస్-స్కిల్లింగ్ ఉద్యోగులకు చాలా ముఖ్యం. నైపుణ్య అంతరాన్ని తగ్గించడానికి. ఏఐ యుగంలో భారత టెక్ లీడర్‌షిప్‌గా కొనసాగేందుకు పరి శ్రమ, విద్యాసంస్థలు, ప్రభుత్వం మధ్య సహ పేర్కొంది.పరిశ్రమ ధోరణి: స్థూల ఆర్థిక ఒత్తిళు ్ల, మారుతున్న క్లయింట్ అంచనాలు, కొత్త సాం కేతికతల స్వీకరణ కారణంగా మరింత సమ ర్థవంతమైన, పనితీరు-కేంద్రీకృత ఉద్యోగుల అవసరం ఐటీ పరిశ్రమకు ఉంది. ఇలాంటి పరిణామాల మధ్య తాజా తొలగిం పులు, ఇతర చర్యలు తప్పవని నాస్కామ్ వెల్లడించిం ది.ఉద్యోగులపై ప్రభావం. ప్రమాద ంలో ఉద్యోగ భద్రత: టీసీఎస్ లేఆఫ్స్ నిర్ణయం ఐటీ పరిశ్రమలోని ఉద్యోగులలో ఉద్యోగ అభద్రతను పెంచాయి. ఏఐ, ఆటోమేషన్ కారణంగా వారి ఉద్యోగాలు ప్రమాదంలో ఉన్నాయా అని చాలామంది ఆలోచిస్తున్నారు. స్కిల్స్ అప్‌గ్రేడ్: ఏఐ, క్లౌడ్-ఆధారిత సాంకేతి కతలు, అప్లయిడ్ ఇంటెలిజెన్స్ వంటి అంశాల్లో స్కిల్స్ అభివృద్ధి చేయడంపై దృష్టి సారించడం తప్పనిసరి. పరిశ్రమలో కొనసాగా లంటే ఉద్యోగులు తమ స్కిల్స్, రీస్కిల్స్ పెంచుకో వాలి.మారుతున్న ఉద్యోగ మార్కెట్: డీప్, ప్రత్యేక నైపుణ్యం కోసం పెరుగుతున్న డిమాండ్ వల్ల జాబ్ మార్కెట్ మరింత అడ్వాన్స్‌గా ఉండనుంది.ఐటీ భవిష్యత్తు ఏఐ-ఆధారిత కార్యకలాపాలు: సామర్థ్యం, ఇన్నోవేషన్‌ను మెరుగుపరచడానికి కంపెనీలు ఏఐ, ఆటోమేషన్‌కు మారుతుండటంతో ఐటీ పరిశ్రమ మరింత ఏఐ-ఆధారిత రంగంగా మారుతుందని భావిస్తున్నారు.కొత్త ఉద్యోగ అవకాశాలు: ఏఐ కొన్ని ఉద్యోగాలను ప్రభావి తం చేసినప్పటికీ, ఇది ఏఐ అభివృద్ధి, విస్తరణ, నిర్వహణ వంటి రంగాలలో కొత్త అవకాశాలు లభించనున్నాయి.విద్యారంగ సహకారం: నైపుణ్య అంతరాన్ని తగ్గించడానికి, ఏఐ యుగంలో భారత్‌ను టెక్ లీడర్‌షిప్ స్థానంలో నిలబెట్టడానికి పరిశ్రమ, విద్యారంగం, ప్రభుత్వం మధ్య సహకారం అవసరం ఉందని నాస్కామ్ వెల్లడించింది.

– పి.వెంకటరమణగుప్త

తెలుగు సాహితీ రంగాన చెరగని సంతకం జంధ్యాల పాపయ్య శాస్త్రి

- (నేడు ఆయన జయంతి)

సమాజం ఒక సమ్మున్నత దిశలో పురోభివృద్ధి చెందడానికి సాహిత్యం ప్రధాన పాత్ర పోషి స్తుంది. ఎందరో కవులు, రచయితలు తమ రచ నల ద్వారా ప్రజల్లో చైతన్యం కలిగించారు. సమాజంలో వినూత్న కదలికలను కలిగించే శక్తి సామర్థ్యాలు ఉన్నవారిని గొప్ప కవులని పిలు స్తాం. అటువంటి గొప్ప కవులలో ఒకరు జం ధ్యాల పాపయ్య శాస్త్రి. ఆయన రచనల్లో సమకా లీన ధోరణి, సులభమైన శైలి కనిపిస్తాయి. సాహితీలోకంలో కరుణశ్రీ అనే కలం పేరుతో ప్రసిద్ధ లైన జంధ్యాల పాపయ్య శాస్త్రి రచనలు లక్షల సంఖ్యలో అమ్ముడ య్యాయంటే ఆయనకు ఉన్న ప్రజాకర్షణ ఎటువంటిదో మనం అర్థం చేసుకోవచ్చు.కరుణశ్రీ కవితలో సారళ్య, తార ళ్యాల తర్వాత ప్రధానంగా కనిపించేది కరుణ రసావేశం. నవ రసాలలో కరుణ వైపే ఆయన మొగ్గు చూపారు. "ఏకో రస: కరుణ ఏవ" అన్న భవభూతి వాక్కు కరుణశ్రీకి వేదవాక్కు. కరు ణకు, కవికి అవినాభావ సంబంధం ఉండాలని తన కవితకు స్ఫూర్తి కరుణ రసానిదేనని జం ధ్యాల పాపయ్య శాస్త్రే స్వయంగా చెప్పారు. అందుకే కాబోలు పాపయ్య శాస్త్రి తన కలం పేరే కరుణశ్రీగా పెట్టుకున్నారు. పరమ కారు ణ్యమూర్తి గౌతమ బుడుడిని ఎన్ని కవితల్లో కీర్తించారో లెక్కేలేదు.కరుణశ్రీ గుంటూరు జిల్లా పెదనందిపాడు మండలంలోని కొమ్మూరు గ్రామంలో 1912 ఆగస్టు 4న జన్మించాడు. తల్లి పేరు మహాలక్ష్మమ్మ, తండ్రి పేరు పరం శయ్య. కొమ్మూరులో ప్రాథమిక, మాధ్యమిక విద్య చదివిన పాపయ్యకు సంస్కృత భాషపై ఉన్న మక్కువతో భమిడిపాటి సుబ్రహ్మణ్య శర్మ, కుప్పా ఆంజనేయ శాస్త్రి వద్ద సంస్కృత కావ్యా లు చదివారు. రాష్ట్ర భాషా విశారద, ఉభయ భాషా ప్రవీణ, హిందీ భాషా ప్రవీణ పరీక్షలలో ఉత్తీర్ణుడై అమరావతి రామకృష్ణ విద్యాపీఠము లోనూ, గుంటూరులోని స్టాలు హైస్కూలులో, ఆంధ్ర క్రైస్తవ కళాశాలలో 22 సంవత్సరాలు, హిందూ కళాశాలలో 2 సంవత్సరాలు ఆంధ్రో పన్యాసకులుగా వ్యవహరించారు. విద్యార్థినీ విద్యార్థులకు విశేషమైన సేవలు అందించారు. సంస్కృతంతో సహా ఏ భాషా ఛందస్సులో లేని సొగసు తెలుగు పద్యానిది. ఆ సొగసైన తెలుగు పద్యాన్ని సొంతం చేసుకున్న మహనీయ కవి కరుణశ్రీ. తిరుపతి వేంకట కవులు, జాషువా తర్వాత పద్య కవితను ప్రజల మధ్యకు చొచ్చు కుపోయేటట్లు చేసిన కవి శేఖరుడు పాపయ్య శాస్త్రి. సమాజ స్థితిగతులను చూసి మనసులో కలిగే స్పందనే కవిత్వం అని పూర్తిగా నమ్మే కరుణశ్రీ తన గ్రంథాల్లో సామాజిక స్థితిగతులనే ప్రతిఫలించారు. ఆయన అందించిన ఉదయశ్రీ, విజయశ్రీ, కరుణశ్రీ గ్రంథాలు అటు సాహితీ వేత్తలలోనే కాక ఇటు విభిన్న సామాజిక వర్గాల లో కూడా కనీవినీ ఎరుగని విధంగా చర్చనీ యాంశాలయ్యాయి.కరుణశ్రీ కవితల్లో దేశభక్తి, దైవ భక్తి రెండూ తొళికిసలాడతాయి. ఆయన రాసిన ప్రతి పద్యకావ్యం పాఠకుల్ని ఉన్నత స్థాయి ఆధ్యాత్మిక చింతనకు దారి చూపిస్తుంది. అదే సమయంలో సమాజంలోని కష్టనష్టాలు, దుస్థితుల లోతుల్లోకి తీసుకువెడుతుంది. ఆ తర్వాత సామాజిక సమస్యలకు కొన్ని పరిష్కార మార్గాలు చూపిస్తుంది. శాంతి, సామరస్యం వంటి గుణాలతో జీవించడాన్ని నేర్పిస్తూనే సామాజిక న్యాయాన్ని, మానవతా విలువల్ని రంగరించి పోస్తుంది. కరుణశ్రీ నుండి వెలువడిన ప్రతి రచన సమాజ సమస్యల పట్ల ఆయన మానసిక స్పందన అని చెప్పొచ్చు. కరుణశ్రీ ప్రస్తావన వచ్చిన ప్రతిసారీ తెలుగువారి మనసు పులకించిపోతుంది. తెలుగు సాహితీ రంగాన చెరగని సంతకంగా మిగిలిన జంధ్యాల పాపయ్య శాస్త్రి చూపించిన దారిలో నడుస్తూ సమత, మమత, కరుణ, ఆర్ద్రతలను పెంపొందించుకుందాం. జయంతి సందర్భంగా ఆయన ఆశయ సాధనకు కృషి చేయడమే మనం ఇచ్చే నిజమైన నివాళి.